# ఎంబిరి మన్నార్

## — భూపతి


సాక్షాత్తూ రతీదేవి భర్త మన్మథుడు ఉలిక్కిపడ్డాడు. ఆతను వేసిన బాణం ఒంకరపోయి తిరిగి వచ్చేసింది.

"ఇంత పొద్దున్నే ఏమయింది? ఎవరి మీదా బాణం? ఎలా తిరిగొచ్చేసింది?" అంటూ రతీదేవి ఆశ్చర్యపోయింది. అలనాడంతటి ఋషులు కానీ, ఆ బాపతువారు కానీ లేరు కదాని, ఆమె ఆశ్చర్యపోయింది.

"ఈ దంపతుల కథ తేలుస్తా" అంటూ మన్మథుడు ఒంకరపోయిన బాణాన్ని సరిచేస్తూ ఆలోచనలో పడ్డాడు.

* * *

అదే సమయంలో మన్మథ బాణాన్ని సహితం తిప్పికొట్టిన మాధవి గట్టిగా నిట్టూర్చి "నా మొగుడికి కనీసం ఏ రోగమో రొష్టో వచ్చినా బాగుణ్ణు" అనుకున్నది మాధవి. లాంగ్ షాటులో మొగుడి స్నాన ఘట్టం చూసిన మాధవికి లేస్తూనే పిల్లిని వేరుగా చూసినట్టని పించింది.



"ఛీ" అనుకుంటూ పక్కమీంచి లేచే కార్యక్రమం కొత్త వాయిదా వేసి వొత్తిగిలి పడుకుంది.

"ఎంబిరి మన్నార్" అని అంది.

తనకు నచ్చని వాళ్ళని తాను ఆ అరవ పేరుతో పిలుస్తాననీ, ఆ మాట కర్థం తనకు తెలీదనీ మాధవికి తన యిటీవలి గురువు అరుణ చెప్పింది. ఆ పేరు మాధవికీ నచ్చింది.

ఇదేమీ తెలీని ఆమె పతిదేవుడు అవలీలగా అర మాతిడు నీళ్ళా తోడి, నెత్తిన దిమ్మరించుకుని ఆ స్నానంతటితో అయ్యిందనిపించాడు.

* * *

నచ్చని వస్తు పదార్థ ప్రాణుల జాబితాలో బల్లి, బొద్దింకల పక్కగా మాధవి తన భర్తను చేర్చి అప్పుడే రోజున్నరయింది. అంతేకాక, అరరోజు క్రితం ప్రమోషనిచ్చి అతగాని పేరును ఆ లిస్టులో మొదటి స్థానానికి పెట్టిందామె. అసలీ ఆర్నెల్లలో తాని మొగుడుతో ఎలా వేగినట్టూ అనటాని గత ముప్ఫయి మూడు గంటల్లో లెంక్కై మూడు సార్లు ఆశ్చర్యపోయింది.

* * *

ఆర్నెల్ల దాంపత్య జీవితంలో మాధవీ నాథుడు ఆనాడు హృదయం మొట్టమొదటిసారిగా యింట్లో భోంచెయ్యకుండా ఆఫీసుకు బయల్దేరాడు. అసలీమధ్య తన అర్ధాంగి అర్థం లేకుండా ఎందుకు చిర్రుబుర్రులాడుతుందో అర్థం కాలేదతనికి. ఆ రోజు దారి పొడవునా, ఆఫీసులో ఫైలు చిక్కనప్పుడూ ఫైలు చేసుకోడానికి ఫైలు చిక్కనప్పుడూ, అతని విషయం మీద జుట్టు పీక్కుని, సరిచేసుకుని, ఆ రాత్రి వుప్మ పిండి తానే తయారుచేసి అర్ధ భాగం తాను తిని, అర్ధ భాగం తినని అర్ధాంగిని అసలీ అలుకకు కారణమేమిటని ప్రశ్నించాడు.

అతని హాస్యం ఆమెకు జీర్ణమవలేదు.

"కారణమేమీ తెలీదా?" అని హూంకరించింది.

"లేద"న్నాడతను, 'ఇట్లు విధేయుని'లా.

"అది తెలుస్తే నా ఖర్మ యిలా వుండేదా?" అంటూ ఆమె అతి నెమ్మదిగా సొదరు సొర పగిలిపోకుండా నుదురు మీద కొట్టుకుంది.

శాంతం ఎంత ప్రాక్టీసు చేయాలనుకున్నా, ఎంత శాంతాన్ని ప్రాక్టీసు చేస్తున్నా విరూపాక్షరావుకి ఆ మాట వింటూనే నిరాశం ఎత్తింది. మాటా మాటా దూసుకున్నాయి. ఎవరెంతెంతో వివిధ భాషల్లో పరస్పరం తెలియపర్చుకుని నిద్ర వేళ చెరో చోట కూ చేరారు. రెండు మంచాల మధ్య యిరవైయొక్క అంగుళాలు దూరం పెట్టాడు మాధవీ నాథుడు. మాధవి మరో మూడంగుళాలు తన మంచం అసింటాలాక్కుంది.

అదే రెండడుగుల దూరమయింది.

* * *

'జీవన్ టోన్' వంటి బలవర్ధక టానిక్కుల ఎడ్వర్టయిజ్మెంట్ మోడలు లాగ బహు బలంగా వున్న విరూపాక్షరావుని చూసి, పెళ్ళి చూపులలోనే మాధవి మురిసిపోయింది. చొక్కాలోంచి దాగుడుమూతలు ఆడుతున్న అతని కండలు చూసి సంబరపడుతూ 'ఇతగాడేనా నాథుడు' అనుకుంది మనస్సులో. ఆ ముచ్చట, సంబరం, తన్మయత్వం రోజున్నర క్రితం వరకూ కొంచెం కొంచెం తగ్గుతూ వచ్చి ముప్ఫయారు గంటల క్రితం మొత్తం ఇంకిపోయాయి.

* * *

భర్త వ్యాయామం చేసేటప్పుడు ఆమె అన్ని పనులూ మాని, వొళ్ళంతా కళ్ళు చేసుకు చూస్తూ కూర్చునేది. అవలీలగా అతను ఆమెను ఫ్యానంత ఎత్తుకు ఎత్తితే ఆనందంతో ఆమె ఆకాశాన్నందుకునేది.

అటక మీద వస్తువులు దింపాల్సి వచ్చినప్పుడు ఆమె

నతడు నడుం క్రింద రెండు చేతులతో వాటేసుకుని పైకప్పు వరకూ ఎత్తితే, ఆమె హిందీ సినిమా హీరోయిన్ లా సంబరపడేది. ఆ సీను కోసమే ఆమె నిత్యావసర వస్తువులను కొన్ని అటక మీద పెట్టేస్తుండేది.

తన భర్త ఆరోగ్యం సిడిరాయి వంటిదని, ఏ రోగమూ అతని ఛాయలకు రాదని సంతృప్తి పడింది. ఆ సంగతి ఇతరులతో చెప్పేటప్పుడు గర్వపడేది.

ఇదంతా వారం పది రోజుల క్రితం.

* **

పద్దెనిమిది రోజుల క్రితం మగడు వద్దన్నా గునిసి,



ఒప్పించి మాధవి ఓ స్కూల్లో టీచరుగా చేరింది. పిల్లలతో సరదాగా కాలక్షేపం చేయడమే గాక చిరాకు వచ్చినప్పుడు పిల్లల్ని బెంచి ఎక్కించవచ్చునని, కొండొకచో కొందరి చెవులు మెలేయవచ్చునని ఆమె ముచ్చట పడింది.

ఏతా వాతా తనకు కొన్ని చిల్లర శిక్షలు తప్పేటాయని పతి దేవుడు సరేనన్నాడు.

మాధవి చేరిన అయిదో రోజున అరుణ అని ఓ ముద్దబంతి పూల మూట చేరింది. సాయంత్రం ఆమె కోసం వచ్చిన ఆమె పతిదేవుణ్ణి చూసిన మాధవి “లావొక్కింతయు లేదు” అంటే యిదే గామాల్ను అనుకుంది. మరీలాయిరుప్పన్ని వున్నాడేమిటే చెకుముకీ రావు చెప్మి అనుకుంది అతని పునర్దర్శనం నాడు. దరిమిలాను తన భర్తను గర్వంగా ఆమెకు పరిచయం చేసిన మాధవి ఆ మర్నాడు అరుణ చేసిన కామెంటుకు ఉలిక్కిపడింది.

“మీ ఆయనేమిటలా వున్నాడు!” అంది అరుణ.

“ఎలా వున్నాడు?” అంది మాధవి అర్థం కాక.

“ఆరేం మొగుడే తల్లీ! అంతర్జాతీయ వస్తాదులా” అన్నదామె.

“అవును, వుంటే ఏం” అంది మాధవి.

“నీ ఏం ఏమిటి? నా ముఖం... మొగుడన్నవాడు సంసార పక్షంగా వుండాలి కానీ కై సీర హనుమాన్ అని తాలింఖానా నౌకరులా వుంటే ఎలాగే?” అంది అరుణ తన కళ్ళజోడు తీసి, నుదుటి మీద అతి నెమ్మదిగా కొట్టుకుని, తిరిగి కళ్ళజోడు పెట్టుకుంటూ.

మగడు కండలు తిరిగి బలంగా వుంటే నష్టమేమిటో అర్థం కాలేదు మాధవికి.

“అలా గులేబకావళిలా గుడ్లప్పగించి చూస్తావేమిటి?” అంటూ ఆరంభించింది అరుణ.

“మగడనేవాడు ముద్దుగా వుండాలి కానీ, మొద్దుగా వుండరాదండి.” శరీరం పెంచుకుంటూ పోయే వారికి సంసారం మీద కన్నా, తమ శరీరం మీదే మక్కువ, మమకారం ఎక్కువ వుంటా”యని ఉద్ఘాటించిందామె. అంతటో ఆగక, వివిధ భాషల సినిమాల్లోని హీరోల, విలనుల శరీర నిర్మాణాల సారూప్యాలూ భేదాలూ విశదీకరించింది. మగడు కాస్త బలంగా, సంసార పక్షంగా, కాస్త నాజూగ్గా, కాస్త మొరటుగా, కాస్త అందంగా, పిసరంత ఆడతనం కలిగి వుండాలని సిద్ధాంతీకరించింది.

మాధవికి సలమారినట్టయింది. పెళ్ళినాడు తన స్నేహితురాండ్రు చేసిన వేళాకోళాలనామె ఆనాడు వేళాకోళాలు గానే తీసుకుంది. అంతగా పట్టించుకోలేదు.

ఆ రాత్రి మాధవి నల్లుల మంచం మీద పడుకున్నదానిలా గిలగిల్లాడింది.

మర్నాడు తీరిక చేసుకుని అరుణ మాధవికి ఓ ప్రయివేటు క్లాసు తీసుకుంది. హీరో, విలను శరీర నిర్మాణం గురించి పునశ్చరణ చేసింది. పెళ్ళయిన ఆర్నెల్ల కాలంలో ఇద్దరికీ ఏ అనారోగ్యమూ రాని వైనాన్ని విని తన సానుభూతి ప్రకటించి “అయితే నీ సంసార జీవితం బి.పి. పేషెంటు కూరలా చప్పగా వుందన్న మాట” అంటూ వాపోయింది.

సంసార జీవితంలో చిన్న చిన్న అనారోగ్యాలూ, బుల్లి బుల్లి కీచులాటలూ, తగూలూ, పోట్లాటలూ, ఒక ప్రొద్దోప్రాల ఎడమొగం, పెడమొగాలూ ఎంతో ఉత్తేజాన్నిచ్చి మొగుడూ పెళ్ళాలను మరింత దగ్గరకు చేరుస్తుందే చారుమతీ” అంది. ఆమె మాధవిని తన కిష్టమైన పేరుతో పిలుస్తుంది.


“కష్ట కాలంలో దైవభక్తి బయటపడ్డట్టు ఒంట్లో బాగులేని సమయాల్లోనూ, పోట్లాటలు రాజీ కొచ్చిన సమయాల్లోనూ ఒకరి మీదొకరి ప్రేమ బయటపడుతుందోయ్ భవానీ” అంది. ఆనక గొంతు తగ్గించి “ఏ రోగం రాకపోయినా మనం ఏదో తల నొప్పి వచ్చి నట్టు నటించయినా టెస్ట్ చేసుకోవాలి తెలుసా” అని, గొంతు మరింత తగ్గించి “నా మాటకు నేను తలనొప్పి కాక, కీళ్ళ నొప్పులని కూడా నటిస్తా.. మా ఆయన చేసే సేవలకు ఆ టయిములో ఎంత తన్మయత్వం చెందుతానో తెలుసా ఇందుమతీ” అంది, తన్మయత్వాన్ని ప్రదర్శిస్తూ.

* * *

ఫలితంగా ఆ రాత్రి పడుకునే వేళ తన కర్ణంటుగా తలనొప్పి వచ్చినట్టు మాధవి ప్రకటించి తత్సంబంధంగా నటించ నారంభించింది. పక్క సలుక్కోసం ఎదురు చూస్తున్న నిరూపాక్షరావు యీ పలుకుతో ఉలిక్కి పడ్డాడు. “భోంచేస్తున్నప్పుడు ఏం లేదు గదా” అన్నాడు.

“అంటే నటిస్తున్నాననంటారా” అవరించిందామె.

“ఛ... అలా అన్లేదు” అనేసి అతగాడు గమ్మున చేతిలోకి అనాసిన్ మాత్ర తెచ్చి ఆమెకు యిచ్చి ఓ గ్లాసుడు మంచినీళ్ళిచ్చి ఎందుకైనా మంచిదని నుదురంతా అమృతాంజన్ తోనో పూత పెట్టి లైట్ ఆఫ్ చేసి “కళ్ళు మూసుకుపడుకో— నిద్రలో అదే తగ్గుతుంది” అంటూ హాల్లో కుర్చీలో కూర్చుని ఏదో చదువుకో నారంభించాడు.




మాధవికి వాళ్ళ మంటతో పాటు మదురు కూడా భగభగమండిందా అమృతాంజనం పూతవల్ల. మగడు మరోసారి వచ్చి చూస్తాడా అని ఎదురుచూస్తూ నిద్రలోకి జారిపోయింది. విరూపాక్షరావు వచ్చి చూసిన వైనం ఆమెకు తెలియదు.

* * *

మర్నాడు లేస్తూనే మాధవి పని మనిషి మీద విరుచుకుపడింది. తన మీద ఎవ్వరికీ జాలీ, అభిమానం, ఆదరణ లేవని ప్రకటించింది. ఆశ్చర్యపోయినా లోక జ్ఞానం కల పనిమనిషి 'అహా' అనుకుంటూ ముసిముసిగా నవ్వుతూ.

విరూపాక్షరావు కనిపెట్టలేదు.

పని మనిషి మీదేమిటి అరువులు?

అన్నాడు, తానే కాఫీ కాచి పెరోగ్లాసుతో తెస్తూ!

'ఎంబిరి మన్నార్' అని కసిగా అనుకుంటూ మాధవి కాఫీ త్రాగడానికుపక్రమించింది.

* * *

ఓ నాటి ప్రయివేటు క్లాసులో పురాణ కాలపు పతివ్రతలను పైకి తీసి "మగడు రోగిష్టో, కోపిష్టో, మరొకటో అయినందు వల్లే కదా వీరంతా పతివ్రతలయ్యారు. మొగుడితో ఏ సఖ్యతా లేని భరత, శత్రుఘ్నుల పెళ్లయినా మనకు తెలుసా!' అంది అరుణ.

తనకు పురాణ జ్ఞానం లేనందుకు మాధవి చాలా నొచ్చుకుంది.

అరుణ అనారోగ్య విషయం కాస్త ఎక్కువ మోతాదులో పట్టిస్తోందేమోనని అనిపించింది మాధవికి. కానీ తన తల్లి కూడా అస్తమానూ తన తండ్రి అనారోగ్యం పేరుతో విలువలు పలువలు అల్లి ఇంటికొచ్చినవారికి ఇంట్లోనూ, రానివారికి బజార్లోనూ, పేరంటాల్లోనూ చెప్పడం గుర్తుకువచ్చింది. "ఆయనకు పుచ్చకాయ చూస్తేనే జలుబు ముంచుకువస్తుంది. నాకా పుచ్చకాయ ఆరో ప్రాణం.. అయితే ఏం చేస్తాం... దాన్ని కాశీలో వదలేసినట్టు జమ చేసుకున్నా"నని ఆవిడ సగర్వంగా చెప్పడమూ గుర్తుకొచ్చింది.

ఆయన పుత్రి అమాయకుడనీ, కోపిష్టి అని తన తండ్రి గుణాలను తల్లి భూతద్దంలో చూపి అందరికీ నవిగట్టుకు చెప్పడం, శ్రోతలూ తమ తమ భర్తల అటువంటి లక్షణాలూ సన్నివేశాలూ పుత్సాహంగా చెప్పడమూ మాధవికి గుర్తుకొచ్చింది.

నో రోజు క్లాసులో "కొంతమంది మగవారు తమకు వొళ్లు నొప్పులనీ, తలనొప్పనీ, కాళ్ల నొప్పి అనీ... వగైరాలని చెప్పరని అలాటప్పుడు ఆడవాళ్లు అది పసిగట్టి సపర్యలు చెయ్యాలని" బోధించింది అరుణ.

పర్యవసానంగా ఆనాటి అర్థరాత్రి పన్నెండు వరకై వరకూ ఆలోచిస్తూపడుకున్న మాధవి పన్నెండూ ముప్పావుకు తక్కువ లేచి, విరూపాక్షరావుని కుదిపి లేపుతూ "మీకు కాళ్లు దిగలాగుతున్నాయా, తల నొప్పిగానీ వుందా, నడుం నొప్పి లేదుగదా" అని వాకబు చేసింది.

నిద్రాప్రియుడైన మాధవీ నాథుడు కాస్త ఆశ్చర్యపోయి, ఆనక విసుగుతో "ఏ రోగమూ లేదు. పడుకోవోయ్" అంటూ నొత్తిగిలి పడుకున్నాడు. మాధవికి నీరసం వచ్చినట్టయింది. కాస్సేపలా నిద్రపోతున్న మగని కేసి చూస్తూ కూర్చొని "ఎంబిరిమన్నార్... ఎంబిరిమన్నార్" అని జపిస్తూ పడుకుంది.

మర్నాడు కాఫీల వేళ విరూపాక్షుడు తన ఆరోగ్యం పిడిరాయి వంటిదని మరోసారి ప్రకటించి శాంపిల్‌గా తన జబ్బచరిచి భార్యకు చూపాడు. లోగడయితే ఈ పేను కాసె పంబర పడేది. ఇప్పుడామెకు చిర్రెత్తి వచ్చినట్టయింది.

"ఎంబిరిమన్నార్" అనుకుంది విరాగ్గా

* * *

ఆ రాత్రి నిద్రలో మాధవికి కల వచ్చింది.

తన భర్త హనుమంతుడిలా శరీరం ఝుఃయ్యని పెంచుకుంటూ ఆకాశమంత ఎదిగిపోయాడు. ఆనక భీముడిలా మీసం మెలేసి జబ్బలు చరిచాడు. ఆ పైన ఘటోత్కచునిలా, బకాసురునిలా వికటాట్టహాసం చేస్తూ జబ్బలూ, తొడలూ చరుచుకున్నాడు. మాసరులంతా నవ్వుట్లు...


మాధవి ఉలిక్కిపడి లేచి పక్క మంచం మీద హాయిగా నిద్రపోతున్న భర్తను చూసి ఉస్సూరుమని నిట్టూర్చింది. ముఖానికి పట్టిన చెమట తుడుచుకుంటూ లేచి కూజాలో మంచినీళ్లు త్రాగింది.

మగణ్ణి నిద్రలేపి, జుట్టుకు దుళ్ళల్లోంచి పీకి కూర్చోపెట్టి "వారం రోజుల్లో ఈ కసరత్తులూ, మరమ్మత్తులూ మానేసి చిక్కి శల్యమైపోతావా, లేక పీక నులిపి చంపైనా" అని అరుద్దామన్నంత ఆవేశం కలిగింది.

హాయిగా నిద్రపోతున్న అతన్ని చూసిన కొద్దీ ఆమెకు అరుణ నవ్వుతున్నట్టనిపించి, చిర చిర లాడింది.

మనస్సును అదుపులో పెట్టుకుని, మంచం మీద వాలింది.

అదే రాత్రి నిద్రపోకుండా ఇదే విషయం ఆలోచిస్తున్న విరూపాక్షరావు తన భార్య దేన్ని గురించి అంత మథనపడుతోందో అర్థంగాక, ఆమె చర్యలు గమనించి, నిద్రనటిస్తూ పడుకుని వున్నాడు. పైగా వింతా లేని సంసారం తమది. రెండు వైపులా ఆర్థికంగా కలవారే. ఆర్థిక సమస్యల్లేవు. ఓ సంవత్సరం పిల్లలొద్దన్న మాధవి కోర్కె మేరకు తామూ నొప్పు కున్నాడు. అవసరం లేకపోయినా ఉద్యోగం చేస్తానంటే ఆమె ముచ్చట తీర్చేందుకు ప్రోత్సహించాడు.



...ఖా ఆమెకు అసంతృప్తి ఎందుకో అతనికి అంతు పట్టలేదు. మాధవి నిద్ర పోయిందని నమ్మకం కుదిరాక విరూపాక్షరావు నెమ్మదిగా మంచం మీంచి లేచి, ఆమె మంచం వద్దకు వెళ్లి వంగి, ఆమె ముఖంలోకి చూశాడు. ఆమె ముఖమంతా చెమట పట్టి వుంది. కనుబొమలు ముడివేసుకుని వున్నాయి. చాలా చిరాకు పడుతూవున్నదానిలా వుందామె.

మాధవి నిద్ర లేపి, అనునయించి, ఆమె మనస్సులోని ఆరాటం ఏమిటని అడిగి, తన తప్పేమైనా వుంటే బేషరతుగా చెప్పుకుని సంసారంలోని ఈ అపస్వరాన్ని సవరించాలనిపించిందతనికి.

విచిత్రంగా అదే సమయానికి కళ్లు తెరిచిన మాధవి మొత్తం విషయాన్నంతా అపార్థం చేసుకుంది.

"ఛీ... ఇంత అసభ్యానికి, నీచానికి కూడా వొడి కట్టారా... నిద్రపోతున్న దానిమీదా మీ కోరిక..." అంది దాదాపు అరచినంత గొంతుతో.

విరూపాక్షరావు నవనాడులూ కృంగిపోయాయి. షాకు తిన్నవాడిలా యాంత్రికంగా తన మంచం వద్దకు వెళ్లిపోయి, కూలబడి రెండు చేతులతోనూ ముఖం రుద్దుకున్నాడు.

* * *

తెల్లారి పరిస్థితి మరింత క్లిష్టమైపోయింది. విరూపాక్షరావుకి తన భార్య ముఖం చూడ్డానికే ధైర్యం చాలలేదు. మాధవి చిరుబురులాడుతూ కాఫీ తన వరకే కాచుకుంది. విరూపాక్షుడు చకచకా తన పనులు ముగించుకుని ఆఫీసుకు వెళ్లిపోయాడు.

ఆ రాత్రి ఆలస్యంగా ఇంటికి వచ్చిన భర్తను చూసిన మాధవి "వేళాపాళా లేకుండా వస్తే తలుపు తీయడానికి దేమయినా లాడ్జా?" అని ఓ జనాంతిక పారేసింది. దాంతో అతను డోర్ లాక్ ఒక తాళం తీసి, తన వద్ద పెట్టుకున్నాడు. అది చూసిన మాధవి మరో తాళం చెవి తన బ్యాగులో నిమ్మరుగా పడేసు కుంది.

ఆనాటి నుంచీ మాధవి లోపల లాక్ చేసుకు పడుకునేది. అతను ఎప్పుడో వచ్చి పడుండే వాడు.

* * *

విరూపాక్షరావు మనస్సు వికలమైపోయింది. జీవితం మీద ఓ విధమైన నిర్లిప్తత ఏర్పడిన వాడిలా గడ్డం గీసుకోకుండా, వ్యాయామం చేయకుండా, చివరికి స్నానం చేసి పూజచేయకుండా ఆఫీసుకు వెళ్లసాగాడు.

మూడ్రోజులు భాగోతం చూసిన మాధవి అతను వ్యాయామం మానేడని ఆనందించి మొదట్రోజు సంతోషంతో రెట్టింపు తిని, రెండో రోజు అసంతృప్తిలో సగమే తిని, మూడో రోజు ఆరాటంతో అసలేమీ తినలేకపోయింది.

అప్పటికి ఆర్రోజులయింది.

"కథ మంచి పట్టుమీదుంది. నువ్వు తగ్గకోయ్ తారామతీ" అంది అరుణ.

ఆరో రోజు రాత్రి తాళం మర్చిపోయిన విరూపాక్షరావు బయట వరండాలోని పేము కుర్చీలో ఆ రాత్రంతా పడుకున్నాడు. పొద్దున్నే వచ్చిన పనిమనిషి "అదేటమ్మగారూ, అయ్యగారు బయటే పడుకున్నారు" అంటూ వంటింట్లోకి వెళ్లిపోయింది.


మాధవి వీపు నెవరో చరిచినట్లయింది. అలికిడికి విరూపాక్షరావు లేచి, మౌనంగా లోపలకు వెళ్లి, ముఖం కడుక్కుని స్నానం కూడా చేయకుండా బట్టలు మార్చుకుని వెళ్లిపోయాడు.

మనస్సులో ఆరాటపడిన మాధవి మగనితో సమాధానపడదామని తలపుతో అతనికి కాఫీ కాచి పట్టుకొచ్చినదల్లా అతను వెళ్లిపోవడం చూసి కోప వేశంతో ఆ కాఫీ గ్లాసును నేలకేసి కొట్టింది. చీరా, జాకెట్టు చించేసుకోవాలని, జుట్టు పీకేసుకోవాలని, తలగోడకేసి బాదుకుని భోరున ఏడవాలని ఆవేశం కలిగిందామెకు.

అప్పుడే హాల్లోకి వచ్చిన పనిమనిషి చూపులను తప్పించుకుని, ఆవేశాన్ని అణుచుకుంటూ మాధవి గదిలో మంచంమీద కూలబడింది. ఈ పదిహేన్రోజులలో ఆమెకు మొదటిసారిగా తను చేస్తున్నది పొరపాటేమోననిపించింది.

* * *

ఆ రోజు మనస్సు బాగులేక మాధవి మధ్యాహ్నం నుంచి స్కూలుకు శలవు పెట్టి ఇంటికి వచ్చే సరికి హాల్లో


దీపావళి శుభాకాంక్షలు

**స్వయం ఉపాధి కొరకు శిక్షణ**

*స్క్రీన్ ప్రింటింగ్: శుభలేఖలు, గ్రీటింగ్స్, బ్యానర్లు, చీరలు, స్టిక్కర్లు, Wallposters, Print చేయుట.

*ఫోటోలామినేషన్: ఫొటోలకు "ఫేడ్స్"లు లేకుండా తక్కువ ధరలో కెమికల్స్, ఫిల్మ్‌లు ఉపయోగించి లామినేషన్ చేయుట.

*డార్క్‌రూమ్ వర్క్: సినిమా స్లైడ్స్, ఫొటో ప్రింటులు స్క్రీన్‌కు కావలసిన నెగెటివ్, పాజిటివ్‌లు చేయుట. వీటికొరకు 10 నుండి 15 రోజుల శిక్షణ ఇవ్వబడును. 'హాస్టల్' వసతి కలదు. Rs.5000/- లోపు పెట్టుబడితో నెలకు Rs.2000/- ఆదాయం లేదా Job గ్యారంటీ.

*Rs.35,000/- వరకు ప్రభుత్వం ఋణ సదుపాయము కొరకు కావలసిన స్కీమ్ మెటీరియల్స్, ఇతర వివరములు పొంద వచ్చును.

ఆసక్తిగల స్త్రీ, పురుష అభ్యర్థులు Rs.5/- M.O చేసి పూర్తి వివరములతో అప్లికేషన్ పొందవచ్చును.

**ARTO CRAFTS**
opp. Ameerpet Nursing home
AMEERPET, HYDERABAD-16.

సోఫాలో విరూపాక్షరావు పడుకుని వున్నాడు.

అతని గడ్డం చాలా మాసి వుంది. కళ్ళు పీక్కుపోయి వున్నాయి. చాలా నీరసంగా వుంది అతని ముఖం. పైగా సన్నగా మూలుగుతున్నాడు.

మాధవి గుండెమీద సుత్తితో కొట్టినట్టయింది. నెమ్మదిగా అతని నుదుటిమీద చెయ్యేసి చూసింది.

'జ్వరం' అందామె మనస్సు.

'అమ్మయ్య జ్వరం' అనుకుందామె.

ఎక్కడో ఆమె హృదయాంతరంగంలో ఆనంద వీణను ఎవరో మీటినట్టయింది. 'జ్వరం' అందామె మనస్సు తిరిగి.

విరూపాక్షరావుకి వచ్చిన జ్వరం నాలుగు రోజులు తిష్ఠ వేసింది. మొదటి రోజు అతని సపర్యలో సంతోషం తోనూ, రెండో రోజు తనకి తెలిని అసంతృప్తితోనూ, మూడో రోజు కలవరంతోనూ, నాలుగో రోజు ఆరాటం తోనూ గడిపిన మాధవికి నాలుగో రోజు రాత్రికి ఉవ్వెత్తున ఏడుపు పొంగు కొచ్చేసింది.

మందులిచ్చి డాక్టరు "ఏం భయంలే, సింపిల్ ఫీవరంతే" అంటూ పుట్టు పుట్టున ఇంజక్షన్లు ఇస్తుంటే "అంటే నీ ఆదాయం కోసమా నా మొగుడి ఒళ్ళు లోయిగాకు విస్తరి కుట్టినట్టు కుడుతున్నావ్" అని అడగాలని వుద్దేశం కలిగింది.

తనకంత సపర్యలు చేస్తున్న భార్యకేసి నిరహానం దాశ్చర్యాలతో రోజూ విరూపాక్షరావు చూసేవాడు.

ఆరో రోజు శనివారం భర్తను చూసిన మాధవికి

| |
|---|
| **రూపాయి బిళ్ళ** |
| పేషెంట్: అదేంటండి డాక్టర్ మా అబ్బాయి మింగింది రూపాయి బిళ్ళ కదా...మరి మీరేమో రెండు అర్థ రూపాయి బిళ్ళలు కక్కించారే? |
| డాక్టర్: నేను డాక్టర్ కోర్స్ చదవక ముందు కొన్నాళ్ళు మెజీషియన్‌గా పనిచేశాను లెండి. |
| — డా. వేసారపు మాధవయ్య |

దుఃఖం ఆగలేదు. అతని బుగ్గలు పీక్కుపోయాయి. కళ్ళు లోతుకు పోయాయి. బల్లిలా మంచానికంటుకుపోయాడతను.

మాధవి మౌనంగా స్నానం చేసి, దేవునికి దీపం పెట్టి చేతులు జోడించి, "తండ్రీ ఏడుకొండల వాడా! నా వల్లే రాయిలా వున్న ఆయన పీనుగులా అయిపోయారు. మనిషి గమ్మున తేరుకుంటే నీ కొండకు వస్తాము" అంటూ కొత్త తెల్ల గుడ్డకు పసుపు రాసి, ఇన్ని రూపాయి ముడుపు కట్టి పెట్టేసరి కామెకు దుఃఖం ముంచుకొచ్చింది.

గుండె బరువు తగ్గే వరకూ ఏడ్చి, ముఖం తుడుచుకుని వంటింట్లోకి వెళ్ళి బియ్యం నూక జావలో కాస్త చారు పోసి కలిపి, చివరంత వుప్పేసి పట్టుకు వచ్చింది.

"ఈ రోజు పథ్యం కదా" అన్నాడతను.

* * *

ఇహ లాభం లేదని మన్మథుడు ఆ టయిములో - మిట్ట మధ్యాహ్నం పూట తన బాణం ప్రయోగిస్తే ఏం బావుంటుందని కూడా చూడకుండా బాణాన్ని చెవి వరకూ లాగి, సాచి వదిలాడు. తక్కువని వారిద్దర్నీ చేర్చి గుచ్చేసింది. జావ మొగుడుకు తాగిస్తున్నదల్లా భర్త అంత నీరసించిన స్థితిని అంత దగ్గరగా చూస్తూ, తట్టుకోలేక, ఆ జావ కంచం అలాగే వదిలేసి, వెక్కి వెక్కి ఏడుస్తూ అతనిమీద వాలిపోయింది.

"పిచ్చి పిల్ల ఏమిటిది? మనిషన్నాక రోగం రాదా ఏమిటి" అన్నాడతను ఆమె వీపు నిమురుతూ.

"వద్దు. మీకు ఏ రోగమూ రావద్దు" అంటూ ఆమె మరింత వెక్కి వెక్కి ఏడ్చింది.

"సరే! ఇటు చూడు జావ పడి అది జిగురుగా మారి ఇద్దర్నీ అతికించేలా వుంది" అన్నాడు విరూపాక్ష రావు.

ఆమె ఏదీ చూసేలా లేదు.

పై నుంచి రతీదేవి తన నాథుని బాణ శక్తిని చూసి ముచ్చటపడింది. అలా ముచ్చటపడుతున్న రతీదేవి అందాన్ని చూసి మన్మథుడు ఆపుకోలేక తన బాణం తన మీదే వేసుకుని (?), సతితో సరసానికి దిగాడు. ●

మద్రాసులో అరవ కుర్రాళ్ళు తెలుగువాళ్ళని 'గొల్టి' అని వేళాకోళం చేస్తే తెలుగువాళ్ళు వాళ్ళని 'ఎంబిరిమన్నార్' అని ఎగతాళి చేస్తారు. 'ఎంబెరు' మానే (నా దైవమే) అంటే ఏమీ చేతకానివాడు అని అర్థం. ఆ మాటే 'ఎంబిరి మన్నార్' అయింది వ్యవహారంలో. —రచయిత


ఉత్తమ క్రమశిక్షణ                అత్యుత్తమ విద్యాబోధన

శ్రీమానిక్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి

40/379-A, విద్యానగర్, కర్నూలు - Phone: 22568

నైపుణ్యము కలిగిన అధ్యాపకులచే యువ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఏకైక విద్యా సంస్థ.

M.P.C., Bi.P.C. గ్రూపులు Jr మరియు Senior Interలకు ఇంగ్లీషు & తెలుగు మీడియంలలో పూర్తి స్థాయి కలిగిన లాబోరేటరీ మరియు లైబ్రేరీ. EAMCETORIENTATIONలతో బోధించబడును.

శ్రీమానిక్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్

(Recognised by Govt. of A.P.)

40/379-A, విద్యానగర్, కర్నూలు - Phone: 22568

నర్సరీ L.K.G., U.K.G. I to 10th వరకు ఇంగ్లీషుమీడియంలో అత్యుత్తమ శిక్షణ

వ్యవస్థాపకులు:
I. నాగకొండలరావు
BABT

ప్రిన్సిపాల్
I. మాణిక్ ప్రసాద్
M.Sc.,M.Ed.,Dcp
Phone: 22568